




# శాసనసభ

## జిల్లా అనుబంధం

10 శుక్రవారం జనవరి 2025 సంపుటి : 02 సంచిక : 207 ఎడిటర్ పాలగోని రాజేష్ పేజీలు 8 వేల 4




## రైతు కుటుంబానికి చెక్ అందజేత

**తుర్కయంజాల్, జనవరి 09(శాసన సభ)** రైతు సంక్షేమానికే సహకార సంఘాలు అండగా నిలుస్తున్నాయని టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కోహెడలో రైతు కోట్ల బాబుగౌడ్ ఆకస్మికంగా చనిపోవడంతో గురువారం బాబుగౌడ్ భార్య లావణ్యకు తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.25వేలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రైతులకు ఎఫ్ఎస్సీఎస్ అండగా ఉంటుందన్నారు. కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, బ్యాంకు సెక్రటరీ వై.రాందాసు,, పలువురు రైతులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో “బేటి పడావో - బేటి బచావో “కార్యక్రమం

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 9

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం నిర్వహించిన “బేటి బచావో, –బేటి పడావో” కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లలను చదివించండి, సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను ముందుగా తల్లిదండ్రులే అర్థం చేసుకోవాలని, ఆడపిల్లలను, మగ పిల్లలతో సమానంగా చదివించాలని దానికి ఉదాహరణ నేనేనన్నారు. నేను ఈ స్థాయిలో ఉండడానికి నా తల్లిదండ్రులు నన్ను చదివించడం నా అత్తింటి వాళ్ళు మా మామయ్య, నా భర్త, నేను మున్సిపల్ చైర్మన్ స్థాయికి రావడానికి కారణ మన్నారు.కావున ప్రతి ఆడపిల్ల చదువుకునేటప్పుడే లక్ష్యం నిర్దేశించుకుని చదువుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని మీ కుటుంబానికి గౌరవం మీరే కావాలని ఆకాశించిన మున్సిపల్ చైర్మన్. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## ప్రజల సమస్యల కోసం పనిచేసే పత్రిక శాసనసభ దినపత్రిక:-ఆర్డీఓ శ్రీదేవి



**చండూర్ జనవరి 09 (శాసనసభ న్యూస్):** నిత్యం ప్రజల కోసం పనిచేసే పత్రిక శాసనసభ దినపత్రిక అని చండూర్ ఆర్డీఓ శ్రీదేవి అన్నారు. గురువారం చండూర్ ఆర్డీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం లో శాసనసభ క్యాలెండర్ ను ఆర్డీఓ శ్రీదేవి, తహసీల్దార్ జి. దశరథ, డిప్యూటీ తహసిల్దార్ నిర్మలా దేవి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి పత్రికలు వారధిగా ఉండాలన్నారు. పత్రికలు ప్రజా సమస్యల పైన వెలికితీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎండీ జేఏసీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇర్గి గురునాథం, ఎమ్మార్పీఎస్ చండూర్ మండల అధ్యక్షులు తిప్పర్తి అశోక్, ఉడుత శేఖర్, మంగాదుడి అంజయ్య, సాయం లహతి, వట్టి యాదయ్య, వట్టి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సేవల ఫీడ్ బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్

చండూర్ జనవరి 9 (శాసనసభ న్యూస్):

పోలీసుల పనితీరును తెలుసుకునేందుకు, వారిపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు పోలీసు అధికారులు కొత్త కార్యాచరణ ప్రారంభించారు. బాధితులు సమస్యలు విన్నవించేందుకు పోలీస్‌స్టేషన్లకు వెళ్లిన అనంతరం పోలీసు సిబ్బంది వ్యవహరించిన తీరు, సిబ్బందిపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలను సేకరించేందుకు క్యూఆర్‌కోడ్ పద్ధతిని గురువారం నల్గొండ ఎస్. పి . శరత్ చంద్ర పవర్ ఆవిష్కరించారు. పోలీసుల పనితీరునుఎప్పటికప్పుడు తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ ను ప్రవేశ పెట్టిందని, దాని ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఎస్. పి . శరత్ చంద్ర పవర్ అన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ ను తెలియజేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పెట్టిన సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ ను ప్రవేశ పెట్టిందని, దాని ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఎస్. పి . శరత్ చంద్ర పవర్ అన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ ను తెలియజేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పెట్టిన సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు.



# ఆశాలకు సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి

## సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ



చండూర్ జనవరి 9 (శాసనసభ న్యూస్): ఆశాలకు సర్వే పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయఅన్నారు. గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చండూరు మండల వైద్యాధికారి డాక్టర్ రాజు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం లెప్రసీ పల్స్ పోలియో సర్వేలు ప్రభుత్వ నిర్వహిస్తున్న వివిధ ఎగ్జామ్స్ సెంటర్ల దగ్గర డ్యూటీలకు డబ్బులు ఇస్తామని పనిచేయించుకొని ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. అన్ని రకాల పెండింగ్ డబ్బులు ప్రభుత్వం చెల్లించే వరకు కొత్తగా ఎలాంటి సర్వేలు చెయ్యొద్దని యూనియన్ నిర్ణయించిందని దాని ప్రకారం అనేక మండలాల్లో సర్వేలు చేయకుండా ఆపామని ఆయన అన్నారు. అధికారులు ఒత్తిడి చేసి ఆశాలను భయభ్రాంతులకు గురిచేసి సర్వేలు చేయాలని చెప్పడం సరికాదని అన్నారు. అధికారులు ప్రభుత్వానికి పెండింగ్ డబ్బులన్నీ చెల్లించాలని కోరకుండా ఆశాలను బెదిరింపులకు పాల్పడ వద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కట్ట పద్మ, జ్యోతి, వరలక్ష్మి, లక్ష్మి, సుజాత, రాజేశ్వరి, జయమ్మ, సంతోష, దుర్గ, అనురాధ, లలిత, వెంకటమ్మ, వేధావతి, నాగమణి, భాగ్యలక్ష్మి, విజయ, మాధవి, మరియమ్మ, రేణుక,జయలక్ష్మి, సుజాత, సరిత, సఫియా బేగం, రాణి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు



# గురుకుల పాఠశాలలో చేరండి.. విద్యావంతులై విజేతలుగా నిలవండి

**-అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**

**-పరీక్ష తేదీ: 23-02-2025**

**-కులం, ఆదాయం, ఆధార్ కార్డు ,బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరి**

**-విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

యాచారం శాసనసభ న్యూస్ (జనవరి 09):. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఖాళీగా ఉన్న గురుకుల పాఠశాలల్లో అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ బి వెంకటేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మండల తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి, గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలల్లో వాల్ పోస్టర్లతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకుల లో 5 వ తరగతి ప్రవేశాల కోసం, ఎస్సీ ఎస్టీ గురుకుల లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీలుగా ఉన్నాయని తెలియజేశారు. గౌల్దొడ్డిలో అల్గునూర్ (సి ఓ ఈ) లో 9వ తరగతి ప్రవేశాలు, ఖమ్మం, పరిగి జిల్లాలో ( ఎస్ ఓ ఈ) 8వ తరగతి ప్రవేశాలు, రుక్మత్పూర్, సైనిక స్కూల్ మల్కాజ్గిరి లో ఫైన్ హట్ స్కూల్ ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం 2025 -26 విద్యా సంవత్సరం ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశం కొరకు ఫిబ్రవరి 23న పరీక్ష నిర్వహించారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి. ఆదాయం, కులం, ఆధార్ కార్డ్, సర్టిఫికెట్స్, బర్త్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు కూకుంట్ల యాదయ్య, వి వాసవి, కే పాండు నాయక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 7న లక్ష డప్పులతో లక్షలాదిగా తరలిరండి

**-మాదిగ జేఏసి మండల కమిటీ ఏకగ్రీవం**

**-అధ్యక్షుడిగా బోడ కృష్ణ నియామకం**



యాచారం శాసనసభ న్యూస్ ( జనవరి 09):. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏబిసిడి వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7 న వేయి గొంతుల, లక్ష డప్పులతో లక్షలాదిగా తరలిరావాలని జేఏసీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలో గునుగల్ లో కాన్ఫరెన్స్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ మాదిగ జేఏసీ యాచారం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఏసీ నియోజకవర్గం అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్, ఉపాధ్యక్షుడు బండి మీద కృష్ణ హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... యాచారం జేఏసీ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా బోడ కృష్ణ ను నియమించారు. ఏబిసిడి వర్గీకరణ అమలైతనే 59 ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య ఉద్యోగం రంగాలలో న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు, నిర్బంధాలు, జైల్లో కేసులు ఎదుర్కొన్నారు. వర్గీకరణ అమలైన తొలి రోజులోని 20వేల ఉద్యోగాలు, 25 వేల మందికి ప్రమోషన్లు వచ్చిందని గుర్తు చేశారు. మాలల పుత్రలతోని సుప్రీంకోర్టు కేసులు కొట్టి వేసిందని తెలియజేశారు. చాలామంది ఉప కులాలకు నష్టం జరిగిందన్నారు. కమిటీ సభ్యులు జోగు అంజయ్య, కొమ్ము విష్ణు, సెక్రటరీ తొట్ల యాదయ్య, కొమ్ము యాదయ్య, గుంటి ఆగయ్య, అశోక్, కృష్ణ, మస్క ఈశ్వర్, సతీష్ మహరాజు, ఉపకులాల అధ్యక్షుడిగా కందుకూరి బాలరాజ్, గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంటి మల్లేష్, ఎరుపుల ఎల్లేష్, రంగారెడ్డి జిల్లా డప్పుల కోఆర్డినేటర్ అధ్యక్షులు అంబేద్కర్ మాదిగ, కాటిక శంకర్, ఆకారం కృష్ణ, బోడ అబ్బయ్య, ఏ స్టాలిన్, చెరుకూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## -పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి

యాచారం శాసనసభ న్యూస్ ( జనవరి 09):. యాచారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2025 క్యాలెండర్ ను పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, పాలకవర్గం తో సహకార సంఘం కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... రైతుల అభ్యున్నతి కోసం పాలకవర్గం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. రైతులకు దీర్ఘకాలిక రుణాలు ఇచ్చేందుకు ముందుకు వెళ్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో యాచారం సహకార సంఘం అభివృద్ధిలో ముందు ఉందన్నారు. రైతులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తో పాటు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరములో రైతులు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పాలకవర్గం ఆశీర్వదించారు. రైతుల రుణాలు, సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కా రింగు యాదయ్య, డైరెక్టర్లు ఆంబోజ లక్ష్మయ్య, పాచ్చ భాష, గో రిగే ఐలయ్య, మక్కపల్లి స్వరూప, మద్దెల శశికళ, సీఈవో నాగరాజు, క్యాషియర్ మహేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ

**-బంగారుగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**

**-లక్ష్యసాధనకు పట్టుదల తోడైతే... విజయాన్ని ఎవరు ఆపలేరు....**

**- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు**





చండూర్ జనవరి 9 (శాసనసభ న్యూస్):
లక్ష్యసాధనకు పట్టుదల తోడైతే, విజయాన్ని ఎవరు ఆపలేరని గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు మండలం, బంగారుగడ్డ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఈ మెటీరియల్ ను ఉపయోగించుకొని క్రమశిక్షణ, పట్టుదలతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను మంచిగా చదివి, మార్చిలో జరగబోయే పరీక్షలను రాసి మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు తెచ్చి, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎవరు కూడా ఇంటి వద్ద సెల్ ఫోన్లు వాడరాదని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సి. హెచ్. రామలింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకుంటారని, ఇటువంటి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందించడం గర్వించదగిన విషయమని గాంధీజీ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహాచారి, టి. వెంకటేశ్వర్లు, బాబమ్మ, తులసి, యశోద, శోభారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# చండూర్ మండల ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

చండూర్ జనవరి 9 (శాసనసభ న్యూస్):
చండూరు మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్త ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి వర్కాల కిరణ్ కుమార్, కోశాధికారి తుమ్మల ఆంజనేయులు, కుటుంబ భరోసా ఇంచార్జ్ నల్ల స్వామి గౌడ్ ఎన్నికైనందున, చండూరు భారత్ చంద్ర గార్డెన్ లో నల్గొండ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ, ప్రధాన కార్యదర్శి పుట్ట మోహన్ రెడ్డి హాజరై ఎన్నకయిన వారికి ప్రమాణస్వీకారం జరిపించి, నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న పాల్గొన్నారు. ఫోటో గ్రాఫర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ... నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియఁజేనన్తా, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ శ్రేయస్సు కొరకు తమ వంతు తోడ్పాటు ఉంటుందని, సంఘం కోసం తన వంతుగా స్థల సేకరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... చండూరు మండలం అసోసియేషన్ ఫోటోగ్రాఫర్ల సంఘ శ్రేయస్ కొరకు తోడ్పాటు చేసుకుంటూ ముందంజలో నడిపిస్తూ, మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ సలహాదారులు పున్న రామకృష్ణ, నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముషం లక్ష్మణ్ నేత, కుటుంబ భరోసా జిల్లా ఇంచార్జ్ నక్క జానయ్య, వైస్ కోశాధికారి గుమ్మడవెల్లి శ్రీను, జిల్లా మీడియా చైర్మన్ అవురోజు మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు మొగుదాల వెంకటేశం, చండూర్ మండల సీనియర్ ఫోటోగ్రాఫర్లు నాగరాజు, గంగాధర్, అజంతా చారి, యాదయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.





# మదర్ సావుల దర్గా ఉత్సవాలను జయప్రదం చేయండి

**-తులేకలాన్ మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి.**

**ఇబ్రహీంపట్నం శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 9**
ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామంలో పురాతన మదార్ సావుల ధర్గాను పునర్నిర్మాణం చేసి ఐదు సంవత్సరాలు అయింది. గ్రామంలో ప్రజలకు తలలో నాలుకలా మెదిలిన అబ్దుల్ రహీం, అబ్దుల్ బాక్మియా ల వారసత్వంగా మనం ఆధర్గాను పునర్నించుకోవడం జరిగిందని తొలేకలాన్ మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి అన్నారు. అదేవిధంగా ఊరివెనుక స్థలాన్ని మొత్తం శుభ్రంగా తీర్చి దిద్దుకున్నామని,మన ప్రాంతంలోని ముస్లిం మతపెద్దలు ధర్గా పునర్నిర్మాణం తర్వాత కనీసం మూడు లేదా ఐదు సంవత్సరాలపాటు " మదార్ సావుల ధర్గా ఉర్సు ఉత్సవాలు " జరుపుకోవాలని సూచించారని తెలిపారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ చిలుకల బుగ్గ రాములు. చిలుకల యాదగిరి గ్రామ పెద్దలతో కలిసి ఉర్సు ఉత్సవాలను ప్రతి ఏడాది జనవరి 10న ఘనంగా నిర్వహిస్తూ వచ్చాం. ఈ ఏడాది కూడా అదే విధంగా నేడు అనగా జనవరి 10 , శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మదార్ సావుల ఉర్సు ఉత్సవాలను నిర్వహించాలని పెద్దలు నిర్ణయించారు. గ్రామ ప్రజలు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మదర్ సావుల దర్గా ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేయాలని గ్రామ ప్రజాప్రతినిధులు, ధర్గా పునర్నిర్మాణ ఉత్సవ సమితి కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజిరెడ్డి,రవీందర్ రెడ్డి, కలకొండ భాష,సత్తు జనార్ధన్ రెడ్డి, గుజ్జ యాదగిరి, అచ్చన శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళ్తున్న అంగన్వాడి సూపర్వైజర్ జ్ఞానేశ్వరికి సన్మానం



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 9**
చింతపల్లి మండల పరిధిలోని వెంకటేశ్వరనగర్(మాల్) అంగన్వాడి సెక్టార్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి బదిలీపై వెళ్లడంతో ఆమెతో పాటు అంగన్వాడి టీచర్లు సుగుణమ్మ, వినోద, అమృత, విమలతో పాటు ఆయాలు రాములమ్మ, రంగమ్మ, ఈశ్వరమ్మ వీడుకోలు పలికి గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు సుగుణ, పార్వతి మాట్లాడుతూ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి 1983 నుంచి 2024 వరకు గర్భిని, బాలింతలతో పాటు చిన్నారులకు చేసిన సేవలు అమోఘమన్నారు. బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. విధి నిర్వహణలో జ్ఞానేశ్వరితో పాటు టీచర్లు చిత్తశుద్ధితో పనిచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పండగకి ఊరు వెళ్తున్నారా జాగ్రత..

## -ఇన్ స్పెక్టర్ పల్స నాగరాజ్ గౌడ్.

### -దొంగలు ఉంటారు జాగ్రత్త, ఊరెళితే పోలీస్ స్టేషన్లో సమాచారం అందించండి




హయత్ నగర్ ,జనవరి 09 (శాసన సభ ): సంక్రాంతి పం డగ కోసం గ్రామాలకు వెళ్లేవారు పలు జాగ్రత్తలు పాటించాలని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పల్స నాగరాజ్ గౌడ్ ప్రజలకు పలు సూచనలు చేశారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హయత్ నగర్ డివిజన్, కుంట్లూర్ మునుగనూర్ లో ఉద్యో గరీత్యా, వ్యాపార రీత్యా, స్థిరపడ్డవారు పండగకోసం కుటుంబంతో సహాతమ స్వగ్రామాలకు వెళతారన్నా రు. సంక్రాంతి పండగ దృశ్య చోరీల నియంత్రణకు ఉన్నతాధికారుల సూచనలు ఆదేశంతో గట్టి నిఘా నిరంతరం పర్యవేక్షణ చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో తాళం వేసిన ఇళ్లను దొంగలు లక్ష్యంగా చేసుకునే అవకాశం పొంచి ఉందన్నారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉన్నట్లయితే బ్యాంకులో భద్రపరచుకోవడం, కుదరకపోతే వెంట తీసుకెళ్లడం చే యాలన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇరుగుపొరుగు ఇతరులకు చెప్పకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని సూచించారు. అదేవిధంగా దూరప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా ఫోన్ నెంబర్ ను హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఈ నెంబర్లకు 87126 62301, 87126 62285 సంప్రదించి సమాచా రం ఇయ్యాలని కోరారు. హయత్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పరిసర ప్రాం తాల్లోని ప్రజలు ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపించినట్లయితే 100కి సమాచారమీయాలని కోరారు

# కురుమిద్ద గ్రామంలో రేడియల్ రోడ్ సర్వే

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 9

రెవెన్యూ అధికారులు ఆర్.వి కన్సల్టెన్సీతో కలిసి కుర్మిద్ద గ్రామ రెవెన్యూ పరిధిలో 100 మీటర్ల (330 అడుగులు) రేడియల్ రోడ్ సర్వేను నిర్వహించారు. 10:30 గంటల నుండి 5:00 గంటల వరకు స్థిర సరిహద్దులు, భూమిని పరిశీలించారు.వారు 34 ఎకరాలలో 1.4 కి.మీ దూరం సర్వేను పూర్తి చేశారు. 311లో 1 ఎకరాల ప్రభుత్వ భూమి, 34లో 1.4 కి.మీ దూరం సర్వేను పూర్తి చేశారు. 286, 284, 281, 280, 274, 275, 276, 170, 169, 177లో 1 ఎకరాల పట్టా భూమి మరియు కుర్మిద్ద గ్రామ రెవెన్యూ పరిధిలోని 92లో 18 ఎకరాల ప్రభుత్వ భూమిలో 700 మీటర్ల దూరం సర్వేను పూర్తి చేశారు. మొత్తం 87 ఎకరాలలో 3.5 కి.మీ దూరంలో సర్వే జరిగింది. శ్రీ. పర్యవేక్షణలో సర్వే ప్రశాంతంగా పూర్తయింది. బి. వి. సత్యనారాయణ అదనపు డిసిపి, మహేశ్వరం జోన్, కెపివి రాజు, ఎసిపి, ఇబ్రహీంపట్నం డివిజన్. మొత్తం 2 స్పెషల్ పార్టీలు, 1 మహిళా ఎఆర్ పార్టీ మరియు 10 మంది మహిళా మరియు 10 మంది పురుషుల డివిజన్ సివిల్ ఫోర్స్, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది బందో బస్త్ పాల్గొన్నారు.

# చింతపల్లి బిజెపి మండల అధ్యక్షుడుగా సముద్రాల నగేష్



చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 9

చింతపల్లి మండల బిజెపి అధ్యక్షుడిగా సముద్రాల నగేష్ నియమితులయ్యారు. గత 30 ఏళ్లుగా బీజేపీలో సాధన కార్యకర్తగా ప్రారంభమై బిజెపి నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, బిజెపి చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి గా,బీజేవైఎం చింతపల్లి మండల అధ్యక్షుడుగా వివిధ రకాల బాధ్యతలను నిబద్ధతతో చురుకుగా నిర్వర్తించినందుకుగాను తన సేవలను జిల్లా అధిష్టానం గుర్తించి చింతపల్లి బిజెపి మండల అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ కట్టా సుధాకర్ తెలియజేశారని అన్నారు. ఈ సందర్భంగా సముద్రాల నగేష్ మాట్లాడుతూ కార్యకర్తలని సమన్వయ పరుస్తూ పార్టీ బలోపేతానికి నాసాయశక్తులా కృషి చేస్తానని, చింతపల్లి బిజెపి మండల అధ్యక్షు పదవితో మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు.

# ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7వ తేదీన లక్షలాదిగా తరలిరండి

**-లక్ష డబ్బులు, వెయ్యి గొంతులతో తరలిరావాలి.**

**-ఎమ్మార్పీఎస్ మాదిగ జేఏసీ రంగారెడ్డి జిల్లా గౌరవాధ్యక్షుడు బోసు పల్లి ప్రతాప్.**

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 9

బుధవారం రాత్రి ఉప్పరిగూడ గ్రామంలో సాయంత్రం 8-30లకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో నరుకుడి మహేందర్ అధ్యక్షతన సభ జరిగింది. ఎమ్మార్పీఎస్, మాదిగ జేఏసీ రంగారెడ్డి జిల్లా గౌరవాధ్యక్షులు బోసుపల్లి ప్రతాప్ గారు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన 15 సంవత్సరాలకే ఈ దేశంలో జస్టిస్ లోకూర్ కమిషన్ సుప్రీంకోర్టు చట్టం చేసిందని దాన్ని కూడా మాలలు అమలు కాకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత వచ్చిన ఉషా మేర కమిషన్ కూడా తప్పు పట్టి, సుప్రీంకోర్టులో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కేసును అన్యాయంగా కొట్టివేతకు గురి చేశారని గుర్తు చేశారు. కేవలం ఒకే ఒక్క మాల ఉప కులం అభివృద్ధి చెందాలని, మిగతా 58 ఉపకులాలు అభివృద్ధికి దూరంగా ఉండాలని నేటికి కుట్రలు కుతంత్రాలు చేస్తున్న వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే హైదరాబాద్ రాజ్యాన్ని చుట్టుముట్టాలని లక్ష డప్పులతో వెయ్యి గొంతుల జన సమీకరణ చేసి పోరాడితేనే వర్గీకరణ సాధ్యమవుతుందని తెలియజేశారు. వర్గీకరణ ద్వారా భవిష్యత్తులో మాదిగ, ఉపకులాల నిరుద్యోగులు, విద్యార్థులు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ప్రమోషన్లు లేక ఇబ్బంది పడుతున్న వారి జీవితాలు బాగుపడతాయని, వారందరికీ సమ న్యాయం జరుగుతుందని చెప్పారు.

ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్ గా నరాల చంద్రపాల్, వైస్ చైర్మన్ గా బోసు పల్లి మోహన్, నర్సుడి మహేందర్, కొంగర జంగయ్య నల్ల రాములు, కమిటీ సభ్యులుగా కొంగర నరసింహ్మ, నరుకుడి నరసింహ్మ, నరాల మల్లేష్, కొంగరి పెంటయ్య, డొప్ప కృష్ణ, నరాల రఘు, నల్లల నరసింహ్మ, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# కలగొని మల్లమ్మ మృతి బాధాకరం

**-మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థికసహాయం చేసిన మర్రు పాండురంగారావు.**



చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 9

చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట)గ్రామానికి చెందిన కలగొని మల్లమ్మ ఇటీవల మృతి చెందారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మనువడు కలగొని యాదగిరి కి 1000 రూపాయలు,25 కిలోల బియ్యంలను ఆర్థిక సహాయం అందజేసిన మర్రు పాండురంగారావు.గ్రామంలో ఎవ్వరు చనిపోయినా ఈవిధంగా ఆర్థిక సహాయం చేస్తున్న మర్రు పాండురంగారావు. ఈకార్యక్రమంలో గునమోని శ్రీను,కాయిత శ్రీనివాస్ రెడ్డి, బెక్కం శ్రీను,కలగొని కిరణ్,కలగొని వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.